అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ దాసరి వేణు

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

పెద్దపల్లి, నవంబర్ 4: ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యమిచ్చి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు జిల్లా అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించాలని కలెక్టరేట్‌కు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించండి..

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించి, సురక్షిత ప్రాంతానికి తరలించాలని మేడిపల్లి ఓసీపీ -4 భూనిర్వాసితులైన లింగాపూర్ ఎస్సీ కాలనీ చెందిన కాంపెల్లి చంద్రయ్య, కాసర్ల మల్లేశ్, గుర్రం రాజలింగు, కన్నం మోహన్‌లు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతి పత్రం సమర్పించారు. లింగాపూర్ ఎస్సీ కాలనీ భూనిర్వాసితులకు ఇప్పటి వరకు ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు చేయలేదని, ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. సమస్యను పరిష్కరించాలని కలెక్టర్, సంబంధిత అధికారులకు అనేక సార్లు వినతి పత్రం ఇచ్చిన పట్టించికోవడం లేదన్నారు. ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డుతో దుర్వాసన వస్తున్నదని, రాత్రి సమయంలో విష సర్పాలు, అడవి పందులు సంచరిస్తున్నాయని, ప్రాణ భయంతో ప్రతి రోజు బిక్కి బిక్కి మంటూ జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించి, సురక్షితమైన ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, నవంబర్ 4 : ఉమ్మడి జిల్లా పాఠశాలల క్రీడోత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణ ప్రియలు అన్నారు. ఈ సందర్భంగా వారిని సోమవారం పాఠశాల అవరణలో ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యతనివ్వడంతో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించే క్రీడాకారులుగా ఎదుగుతున్నారనీ తెలిపారు. అలాగే సెయింట్ మేరీస్ స్కూల్ నిర్వహించిన అండర్ 17 బాలికల విభాగంలో మొదటి బహుమతి సాధించారనీ తెలిపారు. కార్యక్రమంలో పిఈటీలు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్‌లున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కొలనూర్ విద్యార్థిని

ఓదెల, నవంబర్ 4: కొలనూర్ జడ్పీ హైస్కూల్ తొమ్మిదో తరగతి రేండ్ల శ్రావ్య శ్రీ షాట్ పుట్‌లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎన్ యేసుదాస్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన స్కూల్ గేమ్స్ షెడరేషన్ అండర్ 17 విభాగంలో రెండోస్థానంలో నిలిచినట్లు వివరించారు. పీడీలు తాండ్ర ప్రణయ్, పూరెళ్ల సదయ్యలను ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

మొండి బకాయిలపై బల్దియా ఉక్కుపాదం

కోల్‌సిటీ, నవంబర్ 4: రామగుండం నగర పాలక సంస్థ మొండి బకాయిదారులపై ఉక్కుపాదం మోపుతోంది. తొలిసారిగా రెవెన్యూ రికవరీ యాక్టు ప్రయోగించి నోటీసులు జారీ చేస్తుంది. ఆస్తి పన్నులు చెల్లించని వారి ఆస్తులను జప్తు చేయడానికి చర్యలకు ఉపక్రమించింది. 8వ కాలనీలోని సదానందం థియేటర్ యజమాని నుంచి రూ.3,74,703ల ఆస్తి పన్ను వసూలు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని మరో 8 మంది ఆస్తి పన్ను బకాయిలు ఉన్నారని, వారికి కూడా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. వీరిలో ఓ సినిమా థియేటర్ యజమాని హైకోర్టును ఆశ్రయించి స్టే పొందేందుకు యత్నించగా, సకాలంలో తహసీల్దార్ కోర్టులో కౌంటర్ దాఖలు చేసి స్టే రాకుండా అడ్డుకున్నారు. కవితా థియేటర్ యజమాని దేవప్ప రూ.3448763, లోటస్ ఎంబీఏ కళాశాల రూ.1467845, నారాయణ, సురేందర్ రెడ్డి, రామిరెడ్డి, గురువారెడ్డి రూ.2407960, వీరాంజనేయ ఇండస్ట్రీస్ రూ.1840006, పణి జూనియర్ కళాశాల రూ.900013, ముక్క నరసింహా మూర్తి రూ.2543229, శివారెడ్డి రూ.1167350, కాసరి పాపయ్య రూ.258546 ఆస్తి పన్ను బకాయి ఉన్నట్లు వివరించారు. పన్నులు సకాలంలో చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించి ఆస్తులను జప్తు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

సుందిల్ల రైతులతో జీఎం అభిప్రాయ సేకరణ

గోదావరిఖని, నవంబర్ 4: ఓసీపీ- 5 ప్రాజెక్టు పరిధిలోని మైనింగ్ లీజ్ భూముల పరిహారం చెల్లింపునకు సంబంధించి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ సుందిల్ల రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సోమవారం గ్రామంలోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయ కమ్యూనిటీ హాలులో జీఎం రైతులతో పరిహారం చెల్లింపునకు ఏర్పడిన సమస్యలపై రెవెన్యూ, సింగరేణి అధికారులు, గ్రామ పెద్దలు, కమిటీతో చర్చించారు. చెల్లింపులకు ఉన్న అడ్డంగులను తొలగించి పరిశీలనతో లబ్ధిదారులను గుర్తించాలని, భూ పరిహారం చెల్లింపునకు, ప్రతిపాదనకు నిర్ణయం తీసుకున్నట్లు జీఎం వివరించారు. ఇక్కడ జీడీకే కోల్‌మైన్ ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, డీజీఎం ఎస్టేట్ కుమారస్వామి, మేనేజర్ అనిల్ గబలె, ఏరియా సర్వే అధికారి ప్రభాకర్, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, సర్వేయర్ చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ బుచ్చిబాబు, రైతులు, గ్రామపెద్దలు ఉన్నారు.

మహదేవ్‌కు లెజెండ్ అవార్డు

రామగిరి, నవంబర్ 4: మండలానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త కన్నూరి శ్రీశైల మహదేవ్ లెజెండ్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని త్యాగరాజ కీర్తన ఆలయంలో జరిగిన గౌతమి నంది అవార్డు ప్రదానోత్సవాల్లో పలువురిని లెజెండ్ అవార్డులతో సత్కరించారు. దీనిలో భాగంగా రామగిరి మండలంకు చెందిన మహదేవ్‌ను లెజెండ్ అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం దైవజ్ఞ శర్మ, అవధానుల ప్రసాద్ శర్మ, కేడియం చారిటబుల్ ట్రస్టు విశ్వ విఖ్యాత అవార్డు గ్రహీత డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు సినీ కళాకారులు, ప్రముఖులు సన్మానించారు.

నాగెపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

రామగిరి, నవంబర్ 4: నాగెపల్లి శివారులోని శ్మశాన వాటిక వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు చిట్యాల సమ్మయ్య మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సమ్మయ్య ఈనెల 3న తన బావమరిది ఇందారపు మహేందర్ కుటుంబ విషయంలో జరిగిన పంచాయితీకి కొయ్యూరు వెళ్లి అక్కడ నుంచి బేగంపేటలో తన బంధువు మారుపాక రాజేష్‌తో ద్విచక్ర వాహనంపై వస్తుండగ మార్గ మధ్యంలో నాగెపల్లి శివారులో సోమవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. బైక్ వెనుకాల కూర్చున్న సమ్మయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్సులో పెద్దపల్లి దవాఖానకు తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యాలయం కూల్చివేత

- రోడ్డు వెడల్పులో తొలగించిన అధికారులు
- ప్రత్యామ్నాయంగా సింగరేణి క్వార్టర్ కేటాయించినట్లు ప్రకటన
- అభివృద్ధి పేరిట విధ్వంసం తగదు : మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖనిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చివేస్తున్న ఎక్స్‌కవేటర్

గోదావరిఖని, నవంబర్ 4: గోదావరిఖనిలో సుందరీకరణలో భాగంగా రోడ్ల వెడల్పులో పట్టణం నడిబొడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయాన్ని సింగరేణి అధికారులు కూల్చివేశారు. గతంలో నోటీసు జారీ చేసి బీఆర్ఎస్ కార్యాలయానికి ప్రత్యామ్నాయయంగా 144 క్వార్టర్ కేటాయించినట్లు సింగరేణి సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి సోమవారం తెలిపారు. కార్యాలయం కూల్చివేత సందర్భంగా అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ శ్రేణులు సింగరేణి అధికారులతో మాట్లాడారు.

అభివృద్ధి పేరిట విధ్వంసం తగదు : కోరుకంటి చందర్

గోదావరిఖనిలో అభివృద్ధి పేరిట విధ్వంసం జరుగుతున్నది. ఇప్పటికే 300 మంది చిరు వ్యాపారులను రోడ్డున పడేశారు. ఎవరికి ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి జరిగితే అందరూ స్వాగతిస్తారు. రోజువారీగా వ్యాపారాలు సుందరీకరణ రోడ్ల వెడల్పు పేరుతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటికే చిరు వ్యాపారులు రూ. 100కోట్ల వరకు నష్టపోయారు. వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత రామగుండం ఎమ్మెల్యేపై ఉంది. రోడ్డు వెడల్పులో నష్టపోయిన వ్యాపారులకు వెంటనే పరిహారం చెల్లించాలి. రోడ్ల వెడల్పులో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేశారు. ప్రత్యామ్నాయంగా సింగరేణి క్వార్టర్‌ను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఏది ఏమైనా అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.

పాఠశాలల నిర్వహణపై దృష్టి సారించాలి

జ్యోతినగర్, నవంబర్ 4: జిల్లాలోని పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించేందు కు హెడ్ మాస్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లాలోని స్కూల్ కాంప్లెక్ హెడ్ మాస్టర్లు, ఎంఈవోలు, నోడల్ అధికారులకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో సోమవారం నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాపునకు కలెక్టర్ హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించే దిశగా పాటించాల్సిన పద్ధతులు, టీఎల్ఎం విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. రాబోయే మూడు నెలల కాలంలో జిల్లాలోని 80 శాతం మందికి పైగా విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త షేక్, అధికారులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో వడ్లు కొనాలి

ధర్మారం,నవంబర్ 4: కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి మద్దతు ధరతో పూర్తిగా వరి ధాన్యం కొనుగోళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు, కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ మేరకు దొంగతుర్తి , ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కేంద్రాల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. కొనుగోళ్ల రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట డీఏవో డీ ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, తహసీల్దార్ ఎండీ ఆరిఫొద్దీన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్,పత్తిపాక ప్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ కార్యదర్శి సరోజ,ఏఈవోలు, విండో సీఈవోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మరణంలో నూ... మహోపకారం

గోదావరిఖని/కోల్‌సిటీ, నవంబర్ 4: కుమారుడి శరీర అవయవాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు గోదావరిఖనికి చెందిన మల్లేష్-ఉమ దంపతులు. పది రోజుల క్రితం వీరి కుమారుడు సాయి నితీష్ (22) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. దురదృష్టవశాత్తు అతని బ్రెయిడ్ డెడ్ కావడంతో ఆదివారం రాత్రి చనిపోయాడు. లయన్స్ క్లబ్ సభ్యుడు బంక రామస్వామి మృతుడి తల్లిదండ్రులతో మాట్లాడి అవయవాలను దానం చేయడానికి అంగీకరించేశారు. లయన్స్ క్లబ్, జీవన్ దాన్ సంయుక్త ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్‌లో శరీర అవయవాలను దానం చేశారు. కాగా, సోమవారం సాయంత్రం మృతదేహాన్ని గోదావరిఖని కి తీసుకురాగా, స్నేహితులు, బంధువులు, స్థానికులు కన్నీ టి వీడ్కోలు పలికారు. బాధిత కుటుంబాన్ని రామ గుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జేవీ రాజు, ఇనుముల సత్యం, నీరటి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, శ్రీధర్, బండారి శ్రీనివాస్, శ్యాం, రమేశ్, హరికృష్ణ ఉన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు పీ.మల్లికార్జున్, బేణి గోపాల్, తానిపర్తి విజయలక్ష్మీ, గోపాల్ రావు, కళావతి, ఎల్లప్ప, గోవర్ధన్ రెడ్డి అభినందించారు.

పరామర్శ

ఎలిగేడు, నవంబర్ 4: ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోదాల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు సోమవారం పరామర్శించి నివాళులర్పించారు. శ్రీరాంపూర్ మాజీ జడ్పీటీసీ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, నాయకులు ఐలయ్య, తిరుపతి, సాయి పవన్,రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు కొత్తిరెడ్డి శరత్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గుడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, నవంబర్ 4 : మాజీ ఎంపీటీసీ పల్ల సురేశ్ తల్లిదండ్రులు పల్ల సరోజన, సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ టీ భానుప్రసాద్‌రావు కలిసి పరామర్శించారు. వారి చిత్ర పటాలకు పూలమాలు వేసి నివాళులర్పించి, మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కమాన్‌పూర్, నవంబర్ 4: కమాన్ పూర్, సిద్ధిపల్లె, ముల్కలపల్లి, రాజాపూర్, గుండారం, పేరపల్లిలో సోమవారం సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలనీ, దళారులను నమ్మి నష్టపోకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ వాసంతి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఆర్ఐ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఏపీఎం శైలజా శాంతి, సీసీలు శ్రీనివాస్,రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారికి ఘన సన్మానం

రామగిరి, నవంబర్ 4: ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 పీవో రాధాకృష్ణ ప్రమోషన్‌పై జీఎంగా కార్పొరేట్ ఎస్టేట్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా తోటి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు సోమవారం బేస్ వర్క్‌షాపులో సన్మానించారు. సీనియర్ పీవో వడ్లకొండ సునీల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యకమంలో ఎస్వోఎం ఉదయ్ హరిజన్, ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, హెచ్ఓడీ సత్యనారాయణ, ఇతర అధికారులు, నాయకులు గడ్డం తిరుపతి, ఎనగందుల సదానందం, నక్క రమేష్, నరిమెట్ల శ్రీనివాస్, జక్కుల దామోదర్ రావు, పంజాల వెంకటేశ్వర్లు, కాంతాల కిషన్ రెడ్డి, తుంగపిండి ఆనంద్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

రామగిరి, నవంబర్ 4: మండలంలోని నాగెపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రతిభావంతులైన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2వేల నగదు ఉపకార వేతనం ప్రజ్ఞా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కర్నె లక్ష్మీనారాయణ అందజేశారు. సోమవారం పాఠశాలను సందర్శించిన ఆయన ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌ను అందజేశారు. పాఠశాలను ఎంపిక చేసుకొని నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించినందుకు గానూ లక్ష్మీనారాయణకు పాఠశాల హెచ్ఎం హైమావతి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

మిర్యాలగూడలో మెరిసిన మంథని బహుజన వాదం

- విగ్రహాల ఏర్పాటుపై బీసీ సదస్సులో చర్చ
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌పై ప్రశంసలు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 4: మంథనిలో బలపడుతున్న బహుజన వాదం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన రాష్ట్ర స్థాయి బీసీ గర్జనలో చర్చకు దారి తీసింది. మంథని మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ దశాబ్ద కాలంగా బీసీ నినాదంతో రాజకీయ చైతన్యాన్ని నింపేందుకు చేస్తున్న కృషిని పలువురు వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. మంథనితో పాటు పలు మండలాల్లో పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ, బీపీ మండల్, కొమురంభీం, డాక్టర్ బీఆర్. అంబేద్కర్, దొడ్డి కొమురయ్య, పీవీ నరసింహారావు, సర్దార్ సర్వాయి పాపన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలతో పాటు పలువురు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారని వక్తలు కొనియాడారు. మిర్యాలగూడ బీసీ గర్జన సభలో 'రాష్ట్రంలోనే ఒకే ఒక్క నియోజకవర్గంలో బీసీ మహనీయుల విగ్రహాలు ఉన్నాయి.. అవి ఎక్కడ అంటే మంథనిలో.. ఆ మంథని బిడ్డే మన పుట్ట మధన్న.. అక్కడ మాత్రమే చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి ఎంతో మంది మహనీయుల విగ్రహాలను ఆయన ఏర్పాటు చేయించారు' అంటూ పలువురు వక్తలు ప్రత్యేకంగా కొనియాడారు. సభలో పుట్ట మధూకర్‌ను అభినందిస్తూ వక్తలు మాట్లాడిన వీడియోలను బీఆర్ఎస్ శ్రేణులు, పుట్ట మధూకర్ అభిమానులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు.

బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, రవాణాపై సమీక్ష

గోదావరిఖని, నవంబర్ 4: సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై కార్పొరేట్ జీఎం సీపీపీ ఎ మనోహర్ సింగరేణి ఆర్జీ-1 అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం మొదటిసారిగా ఆర్జీ-1 ఏరియాకు వచ్చిన కార్పొరేట్ జీఎం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్షించారు. నవంబర్‌లో సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తరలింపు, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రణాళికల గురించి దిశా నిర్దేశం చేశారు. ఇక్కడ ఏజెంట్ మేనేజర్ చిలుక శ్రీనివాస్, జీడీకే ఓసీపీ 5 పీవో చంద్రశేఖర్, ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, మేనేజర్స్ అనిల్ గబాలే, రమేశ్‌కుమార్, అల్లా ఉద్దిన్, వీరారెడ్డి ఉన్నారు.

శివాలయంలో కార్తీక శోభ

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 4 : కార్తీకమాస సందర్భంగా పట్టణంలోని శివాలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు ఉదయమే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

డిమాండ్లు అమలు చేయాలి

జ్యోతినగర్, నవంబర్ 4: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులతో యాజమాన్యం 2018, 2023లో చేసుకున్న ఒప్పంద డిమాండ్లను పూర్తిగా అమలు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక నాయకుడు కౌశికహరి పేర్కొన్నారు. ఎన్టీపీసీ జేఏసీ నాయకులతో కలిసి లేబర్‌గేట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులతో సోమవారం మాట్లాడారు. త్వరలో అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకు కార్మికులందరి ఐక్యంగా ఉండాలన్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులపై కక్ష్యసాధింపు చర్యలకు యాజమాన్యం పాల్పడుతోందన్నారు. మొదట్లో ఏడాదికి ఉన్న గేట్ పాస్‌లను నెలకు కుదించారన్నారు. జేఏసీ నాయకులు నాంసాని శంకర్, సత్యం, రాజమల్లయ్య, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బోనస్ కోసం కేశోరాం కార్మికుల దీక్షలు

పాలకుర్తి, నవంబర్ 4: మెరుగైన బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ కార్మికులు గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్మాగారం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి మాట్లాడారు. గతంలో రూ.40వేల వరకు దీపావళి బోనస్ చెల్లించగా ఈ ఏడాది కేవలం రూ.16,800 చెల్లించారని పేర్కొన్నారు.పలుసార్లు యాజమాన్యంతో చర్చించినా ఫలితం లేకపోవడంతో దీక్ష చేపట్టామని పేర్కొన్నారు. ఇక్కడ పర్మినెంట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేణి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దాడి మహేశ్, పోతుల ప్రసాద్, తదితరులు ఉన్నారు.

వేద పరీక్షల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని, నవంబర్ 4: మంథనికి చెందిన విద్యార్థులు వేద పరీక్షల్లో ప్రతిభ చూపారు. మంత్రకూట సీతారామ వేద పాఠశాలవిద్యార్థులు గత నెల 24 నుంచి 27 వరకు జనార్దనానంద స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణ వేద విద్వన్మహా సభల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపి ప్రశాంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను మంథనిలోని శ్రీ సీతారామ సేవా సదన్‌లో అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి గణపతి, సంయుక్త కార్యదర్శి ప్రహ్లాద్, కోశాధికారి అంబరీష్‌రావు, ఉపాధ్యాయులు ఒజ్జల గణేశ్ అవధాని, సత్యనారాయణమూర్తి ప్రత్యేకంగా అభినందించారు.

తూకంలో తేడా వస్తే సహించేది లేదు

సుల్తానాబాద్ రూరల్, నవంబర్ 4: ధాన్యం తూకంలో తేడా వస్తే సహించేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. గర్రెపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో గొల్లపల్లి, నారాయణరావుపల్లి, సాంబయ్యపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు సోమవారం ప్రారంభించారు. ఉన్నారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏసిన కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, నాయకులు బండారి రమేశ్, కల్లెపల్లి జానీ, చిలుక సతీశ్, సీఈవో నవీతో పాటు పీఏసీఎస్ పాలకవర్గం సభ్యులు, రైతులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన 'మీ సేవ' నిర్వాహకులు

పెద్దపల్లి, నవంబర్4: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రం నుంచి మీ సేవ నిర్వాహకులు సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఇక్కడ తెలంగాణ సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్, నాయకులు కన్నం తిరుపతి, నాగుల మల్లేశం, బంక భూమేశ్, కుమ్మరి అజయ్, సురేశ్, ఖదీర్, రామకృష్ణ, మొబిన్, యాంసాని నవీన్, సొల్లూరి రాజేందర్, మహేందర్, రాజు, స్వామి, గన్నబోయిన సాగర్, సత్యనారాయణ ఉన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

పెద్దపల్లి రూరల్, నవంబర్ 4: దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలను అందజేసేందుకు వైకల్యశాతాన్ని బట్టి దివ్యాంగులను ఎంపిక చేసేందుకు అలీంకో సంస్థ ద్వారా జిల్లాలో మూడురోజుల పాటు ఎంపిక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి వేణుగోపాల్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి ,రామగుండం, మంథ